రైతే దేశానికి ఆధారం
వ్యవసాయమే భవిష్యత్తు భాదవీ


రైతు బలం... దేశం బలం

తెలుగు రాష్ట్రాల
రైతన్నల కోసం...
రైతన్నల గొంతుక

- సంపుటి : 01
- సంచిక : 01
- తేది : 11-07-2026 శనివారం
- పేజీలు : 04

# ఆదిరైత

వ్యవసాయ పత్రిక
( టీ మీడియా అనుబంధం )



వ్యవసాయ సమాచారం | పంటల సమాచారం | వాతావరణ సమాచారం | ధరుత్మ పథకాలు | పశుసంవర్ధకమ | మార్కెట్ ధరలు

Published From : Hyderabad, Telangana
www.tmedia.in | info@tmedia.in

రైతు సంక్షేమం | వ్యవసాయం అభివృద్ధి | గ్రామీణ ప్రగతి | ఆహార భద్రత | సమృద్ధి భారత్

Follow Us :

T MEDIA

# రాష్ట్రంలో తాండవిస్తున్న కరవు

## - రానున్న 3 నెలలూ లోటు వర్షపాతమే!

రాష్ట్రంలో కరవు తాండవిస్తోంది.. వానాకాలంలో కీలకమైన జూన్ మాసాంతం ఒక్క భారీ వర్షం కూడా కురవకుండా, గాలి చినుకులతోనే గడిచిపోయింది. ప్రస్తుతం జూలై రెండో వారంలోకి కూడా అడుగుపెట్టాం. అయినా ఇప్పటికీ ఆశించిన మేరకు వర్షపాతం నమోదు కాలేదు. దీంతో అప్రమత్తమైన సర్కారు ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి పెట్టింది. వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా మెట్ట పంటల సాగుపై అన్నదాతలకు అవగాహన కల్పించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసింది.



### ప్రభుత్వానికి కీలక నివేదికలు

జూలైలో సగటు కన్నా 15 శాతం లోటు వర్షపాతం నమోదు కావడం సర్వత్రా ఆందోళన కలిగిస్తోంది. రాష్ట్రంలో జూలై 9 నాటికి 185.4 మిల్లీ మీటర్ల సగటు వర్షపాతం నమోదు కావాల్సి ఉంది. కానీ 156.7 మిల్లీ మీటర్ల వర్షం మాత్రమే కురిసింది. రాష్ట్ర వ్యాప్తంగా 14 జిల్లాల్లో మాత్రమే సాధారణ వర్షపాతం నమోదైంది. మిగిలిన 19 జిల్లాల్లో లోటు వర్షపాతమే కురిసినట్లు ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి.



# ఒంటి చేత్తో కష్టాలకు ఎదురీది - రైతే 'రాజు'

బతుకు మూడక్షరాల పదమే. కష్టాలకు భయపడి జీవితంతో పోరాడలేక తనువు చాలించే వారు ఎందరో. అయితే కష్టానికి ఎదురీదితేనే జీవితం ఆరంభమవుతుంది. విజేతగా నిలుస్తాడు. అలా మట్టిని నమ్ముకుని జీవితంలో గెలిచిన ఓ రైతు కథ ఇది. ఒంటి చేత్తో పొలం పనులు చేస్తున్న ఈ రైతు పేరు బానోతు రాజు.

**మంచిర్యాల జిల్లా** మందమర్రి మండలం క్యాతన్‌పల్లి స్వస్థలం. భార్యాపిల్లలు, అందమైన కుటుంబం. సింగరేణి కార్మికుడిగా పని చేస్తూ ఆనందంగా సాగుతున్న జీవితంలో అనుకోని దుర్ఘటన చోటు చేసుకుంది. 1997లో డ్యూటీకి వెళ్తుండగా టిప్పర్ ఢీకొని రాజు కుడి చెయ్యి కోల్పోయాడు. దీంతో సింగరేణి సంస్థ ఉద్యోగం నుంచి తీసివేసింది. అంత, అప్పటి దాకా ఆనందంగా సాగిన రాజు జీవితంలో. బతుకు అంధకారం అయినా రాజు చనిపోవాలని అనుకోలేదు. బతికి కుటుంబాన్ని పోషించాలని భావించాడు. వారసత్వంగా వచ్చిన బండరాళ్లతో కూడిన పొలంలో నాలుగెకరాల్లో వరి పంట వేశాడు. శ్రమనే పెట్టుబడిగా ఒంటి చేత్తో సిద్ధం చేశాడు. దిగుబడి రాలేదు. నాలుగేళ్ల పాటు కటిక దరిద్ర్యాన్ని అనుభవించాల్సి వచ్చింది. ఆ సమయంలో రాజుకు కుటుంబం అండగా నిలిచింది. భార్యాపిల్లలతో కలిసి 2007లో బండరాళ్ల బంజారు భూమిని చదను చేసుకున్నాడు.

### 140 మామిడి, 500 టేకు మొక్కలు నాటిన రైతు

- రెండెకరాల్లో పత్తి, జొన్నలు, ఇతర చిరుధాన్యాలు వేశాడు. వాటి ద్వారా వచ్చే దిగుబడి కుటుంబానికి ఆధారమైంది.
- మరో రెండెకరాల్లో 140 మామిడి మొక్కలు పెంచాడు. వాటిలో 80 మొక్కలు ఏపుగా ఎదిగాయి. వాటిపై వచ్చిన ఆదాయంతో పొలంలో బోరువేశాడు.
- అర ఎకరంలో ఉపాధి హామీ పథకంలో భాగంగా నాటిన 500 టేకు మొక్కలు ఇప్పుడు ఏపుగా ఎదుగుతున్నాయి.
- మరో నాలుగేళ్లలో ఒక్కో వృక్షం కనీసం రూ.లక్ష చొప్పున అమ్ముడుపోతుందనే ఉపాధి హామీ అధికారుల మాట రాజులో విశ్వాసాన్ని పెంచింది.



# మాల్దాలోనూ దక్షిణాది 'యాపిల్ మ్యాంగో' సాగు సక్సెస్-

## రైతుల్లో కొత్త ఆశలు

బంగాల్‌లోని మాల్దా జిల్లా దేశంలోనే ప్రసిద్ధ మామిడి ఉత్పత్తి కేంద్రంగా ఉంది. ఒకప్పుడు దాదాపుగా 300 కు పైగా మామిడి రకాలకు నిలయంగా ఉన్న ఈ ప్రాంతంలో కాల క్రమేణా పలు రకాలు అంతరించిపోవడంతో ప్రస్తుతం కేవలం సుమారు 150 రకాలే మిగిలాయి. వీటినే సాగుచేస్తున్నారు. అయితే ఇప్పుడు ఈ జాబితాలో మరో ప్రముఖ మామిడి రకం చేరేందుకు మార్గం సుగమమైంది.

దక్షిణ భారతదేశంలో ప్రసిద్ధి చెందిన 'యాపిల్ మామిడి' సాగు-మాదిరు-మాల్దా మట్టికి వైల. వార్తరిందటిదికి రైతుల్లో కొత్త ఆశలు చిగురించాయి.



- ఈ యాపిల్ మ్యాంగో రకాన్నే రుమని అని పిలుస్తుంటారు.
- లఖ్‌నవూకు చెందిన సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ సబ్‌ట్రాపికల్ హార్టికల్చర్ - మాల్దా విభాగం గత కొన్ని సంవత్సరాలుగా యాపిల్ మ్యాంగో సాగుపై పరిశోధనలు నిర్వహిస్తోంది.
- జిల్లా కృషి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన ప్రయోగాల్లో ఈ రకం మంచి దిగుబడిని ఇవ్వడంతో, మాల్దాలో వాణిజ్యపరంగా కూడా (కమర్షియల్ పర్పస్) విజయవంతంగా సాగు చేయొచ్చని శాస్త్రవేత్తలు చెప్తొంచింది.